## పరిచయం

# ఆరాధనకు అర్థం

"ఆరాధనకు" ఉపయోగింపబడే ఆంగ్ల పదం ప్రాచీన ఆంగ్ల సమ్మేళనమైన *weorth* ("worth") మరియు *scipe* ("ship") నుండి వ్యుత్పన్నమయింది. "Ship" అంటే స్థితి, రకము, లేక దశ, friend*ship*, fellow*ship*, మరియు relation*ship*లలో ఉన్నట్లు. "worth-ship" (worship) స్వభావాన్ని వ్యక్తపరచుతోంది లేక ఒకని భక్తికి ఆధారమైన దానియందు కన్పించే విలువ యొక్క స్థితి. దేవుడు – ఆయన గొప్పతనమందు, భక్తిపూర్వకమైన భయమునందు, అద్భుత కార్యములయందు – మన భక్తికి, గౌరవానికి, పూజకు పాత్రమైన విలువను పొందదగినవాడు. Ralph P. Martin యిలా రాశాడు,

> ["ఆరాధన"] భక్తిని కనుపరచే, ఘనపరచే, లేక ఒక వ్యక్తియొక్క లేక రూపము గల వస్తువు యొక్క విలువను వర్ణించే తత్వముచే ఉద్దేశం కలిగింప గలిగిన కార్యాల అంతరార్థాన్ని సూచిస్తుంది. పాత నిబంధన మరియు క్రొత్త నిబంధన సందర్భంలో ఆరాధన ప్రత్యేకించి దైవాన్ని ఆరాధించడాన్ని సూచిస్తుంది.[1]

పాత నిబంధన యొక్క హెబ్రీ గాని, క్రొత్త నిబంధన యొక్క గ్రీకు గాని "worship" అనే ఆంగ్ల పదానికి సమానమైన పదం లేదు. ఏదియెలాగున్నా, రెండింటిలోను ఆరాధనా కార్యకలాపాలను నిర్వచించే పదాలున్నాయి. బహు తరచుగా "ఆరాధన" అని తర్జుమా చేయబడిన *shahah* అనే హెబ్రీ పదానికి అర్థం "సాగిలపడు" అని. *Abad* అనే హెబ్రీ క్రియా పదానికి "సేవించు" అని, *latreuo*[2] అనే గ్రీకు క్రియా వాచకంలాంటి అర్థమిస్తుంది.

*Proskuneo* అనే గ్రీకు పదం – అక్షరార్థంగా, "kiss toward" – ఆరాధనను సూచించడానికి క్రొత్త నిబంధనలో తరచుగా వాడబడింది (మత్తయి 4:10; లూకా 24:52; యోహాను 4:20, 21). ఒక వ్యక్తి యెదుట సాగిలపడి, అతని పాదమును లేక వస్త్రపు చెంగును ముద్దాడుట సాధారణంగా అలవాటుపడిన ఆచరణయైయుంది. హుందా కలిగినవారి రాజులపట్ల పారసీకులును మరియు వారి విగ్రహాలకును, పవిత్ర వస్తువులకును గ్రీకు దేశస్థులచే యిలా చేయబడేది. "ఆరాధన" అనే మన మాటకు సరిగ్గా అదే అర్థం. ఇది కాకపోయిన, *proskuneo* అనే గ్రీకు పదం ఏ యితర గ్రీకు పదములకంటెను ఆరాధన అను భావనను ఎక్కువ సన్నిహితంగా వ్యక్తపరుస్తుంది.

ఇతర క్రొత్త నిబంధన పదాలు తరచుగా "ఆరాధన" లేక "ఆరాధకులు" అని తర్జుమా చేయబడ్డాయి. పూజించుట అనే భావాన్ని లేక పద్ధతి ప్రకారమైన ఆరాధన అనే అర్థాన్ని, *proskuneo* అనే గ్రీకు పదంలా కలిగియుండవు, కాని "ఆరాధన"[3] పద రూపాలుగా ఉపయోగింపబడి తర్జుమా చేయబడ్డాయి.

## ఆరాధనను గూర్చి గత మనో భావాలు

ఆరాధనను అర్థం చేసికోటానికి గత మనో భావాలు మనకు సహాయం చేస్తాయి. ప్రాచీన మెసొపొతొమీయుల సృష్టి పురాణంలో, మర్డక్ అనేవాడు దేవతలను సేవించునట్లు మానవులను సృజింపగోరినట్టు చెప్పబడ్డాడు. మర్డక్ మనుష్యుని సృజించుచుండగా వానికి ఈ క్రింది ప్రతిపాదన ఆరోపింపబడింది: "వారు విశ్రాంతిగా ఉండునట్లు దేవతల యొక్క సేవ చేయుటకు అతడు ఆదేశింపబడతాడు!"[4]

నరుడు దేవతలకు సేవకుడై వారి ప్రయాసనుండి విడిపించి వారు సుఖించేలా చేయడం అనేది ఈ భావన తెలుపుతుంది. ఆలాటి సేవ ద్వారా, మానవజాతి దేవతలను గౌరవించి వారి అవసరతలు తీర్చడానికి ఆరాధిస్తారు. మానవుడు ఈలాటి అవసరతలు తీర్చడం అనే భావన మనుష్యుడిచ్చే సేవపై దేవతలు ఆధారపడేలా చేస్తుంది. John E. Burkhartచే ఒక మంచి అభిప్రాయం తెలుపబడింది:

> హెబ్రీయులకు, సేవించినా, సేవించకపోయినా దేవుడు దేవుడే; దేవుడు సేవింప పాత్రుడైయున్నాడు, దేవుని సేవకులకు ఏ బహుమానం కొరకని కాదు కాని దేవుని విలువకే. దేవుడై యుండుటకు దేవునిగా స్తుతి అక్కర లేదు; కాని దేవుడుగా, దేవుడై ఉన్నందుకే హక్కుగా దేవుడు దానిని డిమాండ్ చేస్తాడు.[5]

*Euthyphro*లో దేవతలు మన ఆరాధనవలన మార్పు చెందరు లేక మనస్సు కరిగించబడరు అని ప్లాటో వాదించాడు. మనం యిచ్చే దానినుండి వారు మేలు పొందరు సరిగదా మరియు మననుండి ఏదియూ అవసరముండదు. వారికి సమస్తము ఉంది ఏ కొదువ లేదు. Burkhart యిలా అన్నాడు,

> మధ్య కాలానికి సంబంధించిన దైవతత్వవేత్తల మధ్య Thomas Aquinas ఈ వివాదాన్ని తీవ్రంగా తీసికొని ఆరాధన మనకొరకే గాని దేవుని కొరకు కాదని వాదించాడు. 16వ శతాబ్దంలో, కాల్విన్ దీనికి స్పందించి దేవునికి తగిన భక్తిని సమర్పించడం క్రైస్తవ్యం యొక్క ప్రధానమైన ఉద్దేశం అన్నాడు ... మరియు ఆరాధననే చర్చనీయాంశాన్ని చేపట్టి, Evelyn Underhill "అభిలాషలేని ఆనందము" మరియు "సంపూర్ణ ఆరాధించు స్పందన" అని మాట్లాడాడు. ఆలాటి ఆనందాలచే ఆరాధన నిజంగా worth-ship ఔతుంది. విలువ యొక్క కేంద్రంగా దేవునికి అది పూజించు స్పందనైయుంటుంది. దేవునికి సహజమైన విలువయున్నట్టు గ్రహించుట.[6]

## ఆరాధనకు లేఖనానుసారమైన భావన

లేఖనములలో తెలుపబడిన భావమేమంటే దేవుడు దుష్టత్వమునకు వేరైయుండి, స్వభావాన్నిబట్టి పరిశుద్ధుడైయుండి, మన అవసరతలు ప్రేమ పూర్వకంగా తీర్చుతూ మనతో ఉన్నట్టు గుర్తించబడ్డాడు. ఆయన గొప్ప తనానికి గుర్తింపుగాను శ్రేష్ఠమైన ఈవులను అనుగ్రహించు ఉన్నతమైన దాతగాను ఆయనను గుర్తించి మనము దేవుని ఆరాధించాలి (యాకోబు 1:17).

దేవునికి మనం ఏమి చేయగలం అనేదానిమీద మన ఆరాధన ఆధారపడదు కాని, ఆయన మనకేమి చేస్తాడనే దానిమీద ఆధారపడుతుంది. భక్తిని రేకెత్తించే ఆయన స్థితిని, ఆయన కృపాకనికరమును మనము గ్రహిస్తాము గనుక మన పూజను, అభినందనను, భక్తిని ఆరాధనలో కనుపరుస్తాము. అలాటిదాన్ని దేవుడు ఎదురు చూస్తాడు. కృతజ్ఞత గల హృదయమునుండి అది ప్రవహించినప్పుడు మాత్రమే ఆయనకు అంగీకార ముంటుంది. బలవంతపెట్టబడిన కార్యకలాపాలు హృదయపూర్వకముగా కాని బాహ్య చర్యలు దేవునిచే ఆరాధనగా భావింపబడవు.

దేవుని మహత్తరమైన శక్తి కనికరముగల ఆయన కార్యములను మనము గుర్తించిన దాని ఫలితము ఆరాధనగా మారాలి. ఆయన చిత్త ప్రకారము మనము వీటికి కృతజ్ఞతను వ్యక్తపరచవలసినవారమై ఉన్నాము. మన ఆరాధనకు దేవుడు కేంద్రమును, మూలమునై ఉంటాడు. దేవుని గూర్చిన మన జ్ఞానము ఆరాధనకు మనలను కదిలిస్తుందనే భావనతో తప్ప ఆరాధన అనేది మనలోనుండి ఉద్భవింపదు.

దేవునికి మన ఆరాధన అవసరముండదు కాని, ఆయన గొప్ప తనము, మంచితనము, ప్రేమ, కనికరములను బట్టి మనకు ఆయనను ఆరాధించే అవసర ముంటుంది. ఆయన ఏమైయున్నాడు, ఏమి చేస్తున్నాడు అనేదానికంతటికి పొర్లివచ్చే మన అభినందనలనుండి మన విధేయత (స్పందన) రావాలి. ఆరాధించుటలో మనం తప్పిపోయినట్టయితే మనపట్ల ఎంతో కనికరముగల కార్యములను జరిగించే పాత్రమైన దేవుని అగౌరవపరచి నిర్లక్ష్యము చేసినవారమౌతాం.

యథార్థమైన హృదయము లేకుండ వ్యక్తపరచే మన బాహ్య చర్యలు వ్యర్థమైనవియు, అర్థరహితమైనవియు, దేవునికి పనికిరానివైయుంటాయ్. Andy T. Ritchie Jr., యిలా అన్నాడు,

> … విషాదకరంగా మనము తరచు బాహ్య రూపము మరియు "కార్యములు" నిజమైన దానిగా భావిస్తూ ఉంటాం. "చర్చికి వెళ్లటం" అనేది ఆలాగు వెళ్లినవాడు నిజంగా ఆరాధించాడనే అర్థం కాదు. "చర్చికి వెళ్లడం" అనేదానికంటే "ఆరాధనకు వెళ్లడమనేది" ఆరాధనకు వెళ్లడం అని మనమంటే ఖచ్చితమైన పదాలను ఉపయోగించువారమై ఉంటాం. అయినా భాషా ప్రయోగంతో అభివృద్ధి ఉన్నందువలన ఆచరణ దిద్దబడిందని అర్థం కాదు. ఆరాధకుని సొంత మాటలు అవి అయ్యేవరకు ఏ అభ్యాసాలు కూడ దేవునికి అంగీకారం కాదు. … లక్ష్యములేని అలవాటైన విధానములో జరిగించే "కార్యముల" గుండా వెళ్లడమనే వాస్తవం మాత్రమే ఆరాధనతో సమానం కాదు.[7]

దేవుడు సామూహిక ఆరాధనను కోరుతున్నాడు. ఆరాధన కొరకు కట్టబడిన కట్టడాలలో బహిరంగ కూడికకు మన ఆరాధన పరిమితి చేయబడకపోయిన క్రైస్తవ కూడికలు ప్రాముఖ్యమైనవి. కలిసి ఆరాధన చేయడం మానవ హృదయాలను భక్తి యొక్క ఉన్నత స్థాయికి లేవనెత్తి మానవ హృదయాలను వ్యక్తిగతమైన ఆరాధన చేసే దానికంటే హెచ్చయిన లక్షణాలను యిస్తుంది.

దీవెనల కొరకు దేవునికి విన్నవించుకోవటంతో పాటు ఆయనను గూర్చి మన అంతరంగంలో దాగియున్న ఆలోచనలు ఆయనకు తెలుపుటయు, మనకు అనుగ్రహించిన

వాటికి అభినందనలు తెలుపుటయు మన ఆరాధనలో ఒక ఉద్దేశమైయుంది. ఆరాధనవలన మనము గొప్ప ప్రయోజనమును పొందిన, మన అత్యంత అవసరత – మన అంతరంగ పురుషునికి అవసరమైయుంది – దేవుని చెంతకు చేరి ఆయనకు విన్నవించుకోవడం అనేది మన ఆరాధనలో, మన సృష్టికర్తను మన జీవితాల్లో ఆయన వెలుగును మన అంతరంగానికి ఆయన అవసరతను వ్యక్తపరచటం వ్యక్తిగతమైన ప్రయోజనాలకు మించినదై ఉంటుంది.

ఆరాధనలో యిమిడియున్న పలు కార్యాలు స్వభావ లక్షణాలు మనం ఆలోచిస్తుండగా, ఏది ఆరాధన కాదో మొదటిగా మనం ఎరిగియుండాలి. ఆరాధన అనేది మన మనోభావాలు, ఉద్వేగాలు విపరీతంగా వ్యక్తపరచేవో లేక వెర్రి ఆవేశాన్ని వ్యక్తపరచే కార్యాలు అయి ఉండనవసరం లేదు. మానవ సామర్థ్యాలను, ప్రయాసలను ప్రదర్శించేదో లేక ఖ్యాతికెక్కిన పాట కచ్చేరియో అయి ఉండనవసరం లేదు. మానవ మనో భావాలను వ్యక్తపరచే స్వాతంత్ర్యం ఆరాధన కాదు.

అదే సమయంలో, ఆరాధన కేవలం వైదిక కర్మలకు సంబంధించింది కాదు. దేవునికి అంగీకారమయ్యేది ఆడంబరపు ఉత్సవంకన్న మిన్న అయినది. తన నామంలో ఆయన మనలను కూడుకొన కోరుతున్నాడు, అయితే కేవలం యితరులతో కూడటమే ఆరాధన అయ్యుండదు.

ఇప్పుడు మనం దేవుని ఆరాధనలో ఏవి చేర్చబడాలో అనేదాన్ని చూడ వెళ్లతాం. ఆరాధనలో చేరికైనవి ...

- దేవుని మహిమపరచుట
  "మహిమపరచు" – హెబ్రీ.: *pa'ar* (యెషయా 60:21బి; 61:3బి; 66:5); హెబ్రీ.: *kabed* (కీర్తనలు 22:23; 86:12); హెబ్రీ.: *kebod* (కీర్తనలు 29:2); గ్రీకు.: *doxazo* (మత్తయి 5:16; 9:8).
- భక్తిపూర్వకమైన భయాన్ని వ్యక్తపరచుట
  "భక్తిపూర్వకమైన భయాన్ని" వ్యక్తపరచు – హెబ్రీ.: *gur* (కీర్తనలు 33:8); గ్రీకు.: *phobeo* (మత్తయి 9:8); గ్రీకు.: *deos* (హెబ్రీయులకు 12:28). ఈ మాటల వెనుక ప్రాథమిక అర్థం భయం, గౌరవముతో కూడినదనే అర్థం కావచ్చు.
- దేవుని గొప్ప చేయుట
  "గొప్ప చేయుట" – హెబ్రీ.: *gadal* (కీర్తనలు 35:27; 40:16; 70:4; మలాకీ 1:5); గ్రీకు.: *megaluno* (అపొస్తలుల కార్యములు 19:17).
- దేవుని ఘనపరచుట
  "ఘనపరచుట" – హెబ్రీ.: *kabed* (యెషయా 29:13); గ్రీకు.: *doxazo* (రోమా 1:21; 1 తిమోతి 6:16). ఈ రెండు పదాలు "మహిమపరచుట" అని కూడ తర్జుమా చేయబడ్డాయి (ప్రకటన 4:9, 11; 5:12, 13).
- భయభక్తిని కనుపరచుట

"భయభక్తిని" – హెబ్రీ.: *yare'* (కీర్తనలు 2:11; 5:7; 119:38); గ్రీకు.: *eulabeia* (హెబ్రీయులకు 12:28).

- ఆయనను సన్నుతించుట
  "సన్నుతించుట" – హెబ్రీ.: *barak* (కీర్తనలు 16:7; 26:12).
- ఆయనను అభినందించుట
  "అభినందము" – హెబ్రీ.: *halal* (కీర్తనలు 104:35); హెబ్రీ.: *tehillah* (యెషయా 42:8, 10, 12); హెబ్రీ.: *zamar* (కీర్తనలు 30:4; 40:3); గ్రీకు.: *aineo* (లూకా 19:37; అపొస్తలుల కార్యములు 2:47).
- ఆయనను పొగడుట
  "పొగడు" – హెబ్రీ.: *rum* (కీర్తనలు 18:46; 21:13).
- ఆనందించుట
  "ఆనందించుట" – హెబ్రీ.: *gil* (కీర్తనలు 35:9); హెబ్రీ.: *samach* (కీర్తనలు 63:11); గ్రీకు.: *chairo* (ఫిలిప్పీయులకు 4:4).
- కృతజ్ఞత కలిగియుండుట
  "కృతజ్ఞత" – హెబ్రీ.: *yadah* God (కీర్తనలు 7:17; 9:1); గ్రీకు.: *eucharisteo* (లూకా 17:16; కొలొస్సయులకు 3:17).

## ఆరాధన అయ్యున్న ఆరాధన

దేవుడు ఏమి జరిగించాడో దానిగూర్చి ప్రతిఫలించు ఆలోచన మీద నిజ ఆరాధన ఆధారపడియుంటుంది. ఆయన గొప్పతనాన్ని, మంచితనాన్ని ధ్యానించడం, భీకరమగు ఆయన ప్రసన్నతను గ్రహింపులోనికి తెచ్చుకొనడం మీద కూడ ఆరాధన ఉంటుంది. ఆరాధనకు ఉల్లాసం కలిగించడానికి, మేల్కొల్పడానికి లేక ఆరాధనకు పురికొల్పడానికి ఉత్సాహపరచు నాయకుడు అవసరం లేదు. తమ హృదయాలలో కృతజ్ఞత గాని, స్తుతి (అభినందనగాని) లేనివారికి మాత్రమే ఆలాటి తంత్రాలు అవసరమై ఉంటాయి. కృతజ్ఞత, ప్రేమ అనేవాటితో నింపబడిన హృదయంనుండి ఆరాధన స్వేచ్ఛగా వస్తుంది. వారు ఆరాధించ బూనిన దేవుని యొక్క మంచితనము, యోగ్యత అనేవాటిచే కదిలింపబడి ఆరాధన వ్యక్తపరచబడుతుంది.

పూజతో, భక్తితో దేవునివైపు ఆతురతగా చూచే వినయ హృదయానికి ఆరాధనను ఉత్సాహభరితంగా చేయాలనే బహిరంగపు ప్రయాస సాటి కాదు. ఆరాధనకు అనుకూలమైన ఏర్పాట్లు, సెట్టింగులు అమర్చడానికి ప్రయత్నాలు జరుగవలసియుండగా, నిజమైన ఆరాధనను కలిగించడంగాని నిశ్చయపరచడం గాని వాటివలన జరుగదు. శబ్దపు అంతస్థులను పెంచడం, ప్రత్యేకమైన లైట్లు అమర్చడం, దేహపు కదలికలు, త్వరితంగా జరిగే కదలికలు ఉత్సాహాన్ని కలిగించి, ఉద్వేగాలను రేకెత్తించవచ్చు; కాని ఖాళీ హృదయంలో అవి స్తుతిని ఉంచలేవు. ఆరాధన కార్యకలాపం ఉద్రేకము అనేవాటి కంటే మించినదైయుంది.

ఆరాధన వెలుపటినుండి చొప్పించబడనేరదు, కాని అది మానవ హృదయంనుండి పొర్లి రావలసియుంది. ఈ విశ్వానికి దేవుడైన ఆయన మహా శక్తికిని, కృపకును స్తుతి, భక్తి, ప్రేమ అనేవి వ్యక్తపరచే హృదయం యొక్క ఫలితమై ఉండాలి. ఈ ఆలోచనలు, మనోభావాలు నెమ్మదిగాను, భక్తిపూర్వకంగాను వ్యక్తపరచేవై ఉండాలి. లేదా విస్తారమైన ఆనందం యొక్క ప్రత్యక్షతయునై ఉండాలి. అంతరంగంలో రేకెత్తించబడేదాన్ని బట్టి ఆరాధన రావాలి కాని, హృదయానికి వెలుపల జరిగే ప్రేరేపణవలన మాత్రం కాదు.

ఆరాధనను ప్రేరేపించే మత గుంపుల ప్రోగ్రాం ప్రయాసలను దేవుని ఆరాధించ గోరేవారు మరచిపోవాలి. దానికి బదులు, దేవుని నెరుగ నేర్చుకొని, ఆయన మార్గాలను గ్రహించి, ఆయన ప్రసాదించిన దీవెనలను ఆలోచన చేస్తూ ఉండాలి. దేవుడు ఎవరు, ఆయన ఏమి చేస్తాడు అనేవాటి గ్రహింపు ఆయనను ఆరాధించాలనే వాంఛకు నడిపిస్తాయి. మానవుడు ఏర్పాటు చేసే ప్రోగ్రాములేవియు దీన్ని సాధించనేరవు. ఈ పంథాను ఆధారం చేసికొని ఆరాధించ వెదకినప్పుడు, దేవునికి ఆరాధనను వ్యక్తపరచే మార్గాలు ఆయనకు అంగీకారంగా వ్యక్తపరచినట్టు నిశ్చయమైయుండాలి.

## సంగ్రహం

ఆరాధనను దేవునికి అర్పించడంలో అది ఆయనకు చేరేలా ఉన్నప్పుడు శ్రేష్ఠమైన స్థితిలో ఉన్నట్టే. ఆరాధనలో ఏ యితర చర్యయు దేవునితో సహవాసం చేసినంత ప్రాముఖ్యమయ్యింది కాదు. దేవుని విలువను గ్రహించి మన హృదయాలు దేవునితో కలుపబడినప్పుడు, మానవ అనుభవానికి ఏ వైరియు లేనట్టే.

సూచనలు

[1]Ralph P. Martin, "Worship," in *The International Standard Bible Encyclopedia*, rev., ed. Geoffrey W. Bromiley (Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., 1988), 4:1117-18. [2]*Latreuo* ఫిలిప్పీయులకు 3:3; హెబ్రీయులకు 9:9; 10:2ల్లో కన్పిస్తుంది. నామవాచక రూపమైన *latreia* "సేవ" అని రోమా 12:1 మరియు హెబ్రీయులకు 9:1, 6ల్లో తర్జుమా చేయబడింది. [3]కొన్ని ఉదాహరణలేమంటే *eusebeo* (అంటే, "భక్తి కలిగియుండుట," "సదాచారము కలిగియుండు"; అపొస్తలుల కార్యములు 17:23); *sebazomai* ("పూజించి సేవించిరి"; రోమా 1:25); *sabasma* ("దేనియందు భక్తి కలిగి యుంటిరో"; అపొస్తలుల కార్యములు 17:23; 2 థెస్సలొనీకయులకు 2:4); *theskeia* ("దేవదూతారాధన"; కొలొస్సయులకు 2:18); *sebo* (దేవునిపట్ల "భయము" లేక "భయభక్తి"; మత్తయి 15:9; మార్కు 7:7; అపొస్తలుల కార్యములు 16:14; 18:7, 13; 19:27). [4]James B. Pritchard, ed., *The Ancient Near East: An Anthology of Texts and Pictures* (Princeton: Princeton University Press, 1958), 36. [5]John E. Burkhart, *Worship* (Philadelphia: Westminster Press, 1982), 16. [6]Ibid. [7]Andy T. Ritchie Jr., *Thou Shalt Worship the Lord Thy God* (Austin, Tex.: Firm Foundation Publishing House, 1969), 6-7.